# బీఆర్ఎస్‌లో చేరికలు

**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్**



అన్నమనేని సత్యనారాయణరావును కండువా కప్పి ఆహ్వానిస్తున్న కొప్పుల ఈశ్వర్



బీఆర్ఎస్‌లో చేరుతున్న బతికపల్లి మాజీ సర్పంచ్ కిషన్‌గౌడ్

వెల్గటూర్, నవంబర్ 9: కిషన్‌రావుపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అన్నమనేని సత్యనారాయణరావు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆయనకు కొప్పుల కండువా కప్పి పార్టీలోకి చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పొనుగోటి విజయరంగారావు, పొనుగోటి రామ్మోహన్‌రావు, సర్పంచ్ మేర్గు కొమురయ్య, ఉప సర్పంచ్ పూదరి రాజేందర్, గ్రామ అధ్యక్షుడు బోగె రాజయ్య, ఆలయ కమిటీ చైర్మన్ నైనాల అజయ్, బీఆర్ఎస్ మండల బీసీ సెల్ అధ్యక్షులు కుమ్మరి వెంకటేశ్, ఎట్టం నర్సయ్య తదితరులు ఉన్నారు.

పెగడపల్లి, నవంబర్ 9: బతికపల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ బాల్సాని కిషన్‌గౌడ్ కొప్పుల ఈశ్వర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆయనతో పాటు మాజీ వార్డు సభ్యుడు శ్రీనివాస్, నాయకులు క్యాస బాపురెడ్డి, మన్నె మహేశ్ బీఆర్ఎస్‌లో చేరగా, ఈశ్వర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖాధ్యక్షుడు మడిగెల తిరుపతి, నాయకుడు రాజయ్య ఉన్నారు.



ధర్మపురి: కానంపల్లి మాజీ సర్పంచ్ తిరుపతి గౌడ్‌కు గులాబీ కండువా కప్పుతున్న మంత్రి ఈశ్వర్

ధర్మారం, నవంబర్ 9: అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ధర్మారం మండల బీఆర్ఎస్‌లో చేరికల జోష్ కనిపిస్తున్నది. సీఎం కేసీఆర్ సర్కారు అమలు చేసిన సంక్షేమ పథకాలు, మంత్రి కొప్పుల నేతృత్వంలో జరిగిన అభివృద్ధిని మెచ్చి అన్ని పార్టీల నేతలు, వివిధ వర్గాలు గులాబీ పార్టీవైపు చూస్తున్నారు. దీంతో ధర్మపురి నియోజకవర్గంలో రోజురోజుకూ పార్టీ బలం పుంజుకుంటున్నది. బుధవారం ధర్మారం మండలం ఖిలావనపర్తి గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణ మండపంలో కానంపల్లి మాజీ సర్పంచ్, బీజేపీ సీనియర్ నాయకుడు గుర్రం తిరుపతిగౌడ్‌తో పాటు సుమారు 300 మంది మహిళలు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. ఆయన గతంలో కాంగ్రెస్ నుంచి బీజేపీలో చేరి క్రియాశీలకంగా పని చేస్తున్నారు. ఇదే రోజు నంది మేడారంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ పీర్ మహ్మద్ కాంగ్రెస్ నుంచి మంత్రి సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ నెల 4న ఎర్రగుంటపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్, అతడి సోదరుడు డీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల వేణు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ నెల 6న బొమ్మారెడ్డిపల్లికి చెందిన ఉప సర్పంచ్ బత్తిని తిరుపతి ఎండపల్లి మండలం అంబారిపేటలో అమాత్యుడి సమక్షంలో గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. అలాగే మండలంలోని ధర్మారం, నంది మేడారంతో పాటు వివిధ గ్రామాలకు చెందిన గంగపుత్రులు పెద్ద సంఖ్యలో ధర్మారంలో మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

## 'కారుపై' అభిమానంతో..

వెల్గటూర్, నవంబర్ 9: బీఆర్ఎస్ పార్టీ ధర్మపురి అభ్యర్థి, రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్‌పై ఉన్న అభిమానంతో జగదేవ్‌పేట గ్రామ సర్పంచ్ గాగి రెడ్డి లింగమ్మ-రాజేశ్వర్‌రెడ్డి తన కారును పూర్తిగా గులాబీ మయంగా మార్చారు. సీఎం కేసీఆర్, మంత్రి కొప్పుల ఈశ్వర్ ఫొటోలు అచ్చేయించారు. గురువారం ధర్మపురిలో నామినేషన్ సందర్భంగా కారుకు నాలుగు జెండాలు కట్టుకుని రావడంతో అందరి దృష్టిని ఆకర్షించింది.



గులాబీ జెండాలతో మార్చిన కారు

## బీఆర్ఎస్‌లో చేరిన బోగ శ్రావణి మామ



పార్టీలో చేరిన సందర్భంగా మాట్లాడుతున్న బోగ సత్యనారాయణ

జగిత్యాల కలెక్టరేట్, నవంబర్ 9: జగిత్యాల బీజేపీ అభ్యర్థి బోగ శ్రావణి మామ బోగ సత్యనారాయణ కుటుంబ సభ్యులు గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. బోగ శ్రావణి-ప్రవీణ్ చేస్తున్న ఆగడాలు, అరాచకాలు, దాడులకు తాళలేక వారి చిన్నమామ (బోగ శ్రావణి భర్త , ప్రవీణ్ బాబాయి) అయిన బోగ సత్యనారాయణ, భర్య సుజాత బీఆర్ఎస్ నాయకుడు క్యాదాసు నాగయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పట్టణంలో ర్యాలీ చేస్తున్న సందర్భంలో టవర్ వద్ద బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బోగ గంగాధర్, చెట్‌పెల్లి సుధాకర్, ఆడెపు సత్యం, తొలిప్రేమ శ్రీనివాస్, రాజుగ రాజు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ప్రచారం

సారంగాపూర్, నవంబర్ 9: సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లోని ఆయా గ్రామాల్లో గురువారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారాలు నిర్వహించారు. కార్యక్రమాల్లో ఆయా మండలాల బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## లక్షకుపైగా మెజార్టీ రావాలని పూజలు

సిరిసిల్ల రూరల్, నవంబర్ 9: మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ సారే కావాలని, మంత్రి కేటీఆర్‌కు లక్షకుపైగా మెజార్టీ రావాలని తంగళ్లపల్లి మండలం తాడూరులోని వేణుగోపాలస్వామి ఆలయంలో గురువారం సెస్ చైర్మన్ చిక్కాల రామారావు పూజలు చేశారు. ఇక్కడ ఎంపీపీ పడిగెల మానస, మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, సర్పంచు సురభి సరిత, ఎంపీటీసీలు ములిగే దుర్గాప్రసాద్, కోడి అంతయ్య, సురభి నవీన్‌రావు, మీస రాములు, పడిగెల రాజు, మీరాల భాస్కర్ యాదవ్ ఉన్నారు.

## జిల్లా కోర్టులో న్యాయ సేవా దినోత్సవం

గాంధీ చౌక్, నవంబర్ 9: పేదలకు ఉచిత న్యాయ సహాయం అందించేందుకు న్యాయ సేవాధికార సంస్థ కృషి చేస్తుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్. ప్రేమలత తెలిపారు. స్థానిక జిల్లా కోర్టు ఆవరణలో న్యాయ సేవాధికార దినోత్సవం సందర్భంగా గురువారం ఏర్పాటు చేసుకున్న అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. పేదలు, దివ్యాంగులు, మహిళలకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహా యం అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మానేరు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించగా న్యాయ శాఖ ఉద్యోగులు పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి శ్రీలేఖ, జూనియర్ సివిల్ జడ్జి ప్రవీణ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోడి లక్ష్మణ్, లోక్ అదాలత్ మెంబర్ చింతోజు భాస్కర్, న్యాయవాదులు, ఉద్యోగులు, కక్షిదారులు ఉన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 9: వరిధాన్యం కొనుగోళ్లు సాఫీగా జరిగేలా చూడాలని ఆర్డీవో శ్రీనివాస్‌రావు అధికారులకు సూచించారు. గురువారం మండలకేంద్రంతో పాటు హరిదాస్‌నగర్‌లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఇక్కడ ఏపీఎం మల్లేశం, ఐకేపీ సిబ్బంది ఉన్నారు.

# నామినేషన్‌కు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు



పెగడపల్లి : మంత్రి ఈశ్వర్ నామినేషన్ కార్యక్రమానికి తరలుతున్న బీఆర్ఎస్ నాయకులు



వెల్గటూర్ : తరలివెళ్తున్న దివ్యాంగులు

పెగడపల్లి, నవంబర్ 9: ధర్మపురి నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ గురువారం నామినేషన్ దాఖలు కార్యక్రమానికి మండలం నుంచి బీఆర్ఎస్ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మంత్రి అభిమానులు సుమారు 2వేల మంది వరకు ధర్మపురికి వెళ్లి, మంత్రి ఈశ్వర్ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ, మంత్రి ఈశ్వర్ గెలుపు ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు.

గొల్లపల్లి, నవంబర్ 9: కొప్పుల ఈశ్వర్ నామినేషన్ కార్యక్రమానికి గొల్లపల్లి నుంచి బీఆర్ఎస్ కార్యకర్తలు ధర్మపురికి వేలాదిగా తరలివెళ్లారు. అన్ని గ్రామాల నుంచి కార్లు, ట్రాలీ ఆటోలు, మోటర్ బైక్‌లపై ప్రతీ గ్రామం నుంచి వేలాదిగా కార్యకర్తలు తరలివెళ్లారు. గొల్లపల్లిలో జడ్పీటీసీ జలంధర్, వైస్ ఎంపీపీ ఆవుల సత్తయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ లింగారెడ్డి, ఉప సర్పంచ్ రాజశేఖర్ ఆధ్వర్యంలో కార్యకర్తలు తరలి వెళ్లారు.

ధర్మారం, నవంబర్ 9: ధర్మపురి అసెంబ్లీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థికొప్పుల ఈశ్వర్ నామినేషన్ దాఖలు చేయగా, ధర్మారం మండలం నుంచి పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లాయి. ధర్మపురికి వెళ్లిన వారిలో



గొల్లపల్లి : బైక్‌లపై ర్యాలీగా నామినేషన్‌కు బయలు దేరుతున్న బీఆర్ఎస్ నాయకులు

- ప్రత్యేక వాహనాల్లో వెళ్లిన బీఆర్ఎస్ శ్రేణులు
- గులాబీమయమైన ధర్మపురి

ఎంపీపీ ముత్యాల కరుణశ్రీ, జడ్పీటీసీ పూస్కూరు పద్మజ, ప్యాక్స్ చైర్మన్లు ముత్యాల బలరాంరెడ్డి, నోముల వెంకట్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, వైస్ చైర్మన్ చొప్పరి చంద్రయ్య, ఆర్‌బీఎస్ జిల్లా సభ్యుడు పూస్కూరు రామారావు, ఎగ్గెల స్వామి, పాకాల రాజయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాచూరి శ్రీధర్, జడ్పీ, మండల కోఆప్షన్ సభ్యులు ఎండీ సలామొద్దీన్, ఎండీ రఫీ, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ అనుబంధ విభాగాల బాధ్యులు, కార్యకర్తలు ధర్మపురికి తరలివెళ్లారు. మంత్రి ఈశ్వర్ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## కొప్పుల నామినేషన్‌కు తరలిన దివ్యాంగులు

వెల్గటూర్, నవంబర్ 9: బీఆర్ఎస్ పార్టీ ధర్మపురి అభ్యర్థి, రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ గురువారం నామినేషన్ వేస్తుండగా మంత్రి పై ఉన్న అభిమానంతో ఎండపల్లి, వెల్గటూర్ నుండి స్వచ్ఛందంగా ధర్మపురికి వెళ్ళి మా మద్దతు తెలుపుతామని వారు తెలిపారు.